# బలమైన మనోభావం

బానిస గుణగణాలు: రెండవ భాగము

తీతు 1:1-4

**ఉపోద్ఘాతము**

1798లో, అమెరికా దేశంలోనికి చదరంగము వంటి ఆట ఒకటి ప్రవేశించింది. అది మానవజీవిత క్రొత్త ఆట (The New Game of Human Life) అని పిలువబడింది. ఈ ఆటలో సద్గుణములు మరియు దుర్గుణముల ఆధారంగా పావులు కదపాల్సి వుంటుంది. ఈ ఆటలో సద్గుణములు నీ కదలిక వేగాన్ని పెంచేస్తుంటే, దుర్గుణములు దానిని తగ్గించేస్తుండినవి. ఈ ఆటను తలిదండ్రులు తమ పిల్లలతో కలిసి ఆడాలని ప్రోత్సహింపబడ్డారు. ఈ ఆటను కనిపెట్టినవారు దీని యొక్క ప్రాథమిక ఉద్దేశాన్ని ఇలా ప్రకటించారు, "జీవితం పుట్టుకతో ఆరంభమై మరణముతో ముగిసే సముద్రప్రయాణం. నావ చుక్కాని నౌకాధిపతియైన దేవుని చేతిలో ఉన్నది ..... నీ ప్రతిఫలం సమాధికి ఆవల ఉన్నది."

మిల్టన్ బ్రాడ్లీ అనే అతను ఈ ఆట వారసత్వాన్ని చేజిక్కించుకొని 1860లో చదరంగమును పోలిన మరొక ఆటను అతడు సృష్టించి, దానికి "నానా వర్ణములుగల జీవిత ఆట" ("The Checkered Game of Life") అనే పేరు పెట్టాడు. బాగుండిన కాలి బాట నిజాయితీ మరియు బహదూరుతనముతో కూడినదై యుండింది. నిదానంగా వెళ్లుచుండిన బాట సోమరితనము మరియు అవమానముతో కూడినదై యుండింది. దృఢనిశ్చయంతో కూడిన ప్రయాసము మరియు నిలకడైన పట్టుదలతో ఈ ఆట ఆడినవారు ఐశ్వర్యమును గెలుచుకొన్నారు మరియు కార్యసాధకులయ్యారు. ఈ ఆటను బ్రాడ్లీ ఇలా వర్ణిస్తున్నాడు, "పిల్లలు ఆదర్శప్రాయమైన జీవితములు జీవించుటకు ఇది వారిని ప్రోత్సహించు ఒక మహోన్నతమైన నీతితో కూడిన ఆట. ఇది వృద్ధులకును యౌవనులకును స్నేహపూర్వకమైన పోటీ స్ఫూర్తితో వినోదాన్ని కలిగిస్తుంది."

అన్నట్టు, అతడు ఈ ఆటలను నాతో కూడ మా ఇంట్లో ఆడలేదు.

100 సంవత్సరముల తరువాత 1960లో మిల్టన్ బ్రాడ్లీ సంస్థవారు ఒక వార్షికోత్సవ ప్రచురణను విడుదల చేశారు. దానిని సామాన్యమైన మాటల్లో, "జీవిత ఆట" ("The Game of Life") అని పిలిచారు. 35 లక్షల కాపీలు అమ్మకమయ్యాయి. ఈ ఆట ఆడేవారు గృహోపకరణములను కొనుగోలు చేసుకొంటూ తమ కుటుంబమును పోషించుకొనుటకు డబ్బు సంపాదించుకొనగలుగునట్లు పున:నవరింపబడింది. సద్గుణములు మరియు దుర్గుణములు తొలగింపబడినవి. "విమర్శ దినమున" అత్యధిక సొమ్ము కలిగియుండినవాడే ఆటలో గెలుపొందినవాడై యుండెను.

ఇంతటితో అయిపోలేదు.

ఈ ఆట మళ్లీ 1990లో పున:నవరింపబడింది. ఎందుకనగా, ఈ ఆట డబ్బుతో తక్కువగా ముడిపడినదై యుండాలని మిల్టన్ బ్రాడ్లీ రూపకల్పనకారులు ఆశించారు. ఈసారి, ఆట ఆడేవారు అంతరించిపోతున్న జీవజాతులను కాపాడి సంరక్షించుచుండిన విషయంలో లేదా కాలుష్య సమస్యలను పరిష్కరించుచుండిన సందర్భంలో సహితం కుటుంబాలు ప్రీతిచెందాయి. నగదు బహుమానము గెలుచుకొన్నది వీరే గనుక చివరకు వీరే విజేతలుగా పరిగణింపబడ్డారు.

ఆ తరువాత 2011లో, ఈ ఆట మరొక పర్యాయం పున:సవరింపబడింది. ఈసారి, ఆట ఆడేవారు వారికిష్టమైనది చేయగలుగు సదుపాయం సమకూర్చబడింది. గనుక వారు తమకిష్టమైనది చేసి బహుమానము పొందవచ్చు. వారు పాఠశాలలకు వెళ్లవచ్చు, ప్రయాణాలు చేయవచ్చు, కుటుంబమును మొదలుపెట్టవచ్చు, లేదా వారికిష్టమైనది చేయవచ్చు. పోటీ పడుతు కైవశం చేసుకోగలిగితే, ఎవరైనా, ఎన్నైనా పాయింట్లు గెలుచుకోడానికి అవకాశాలు అందుబాటులో ఉండినవి. నీవు, శ్వాస తీసుకోడానికి అన్నివసతులూ దానిలోనే ఉన్న పరికరమును ధరించి నీటిలో దూకడానికి ఎన్నుకొన్నప్పుడు నీకెన్ని పాయింట్లు ప్రదానము చేయబడుతాయో, అవసరములో ఉన్న ఒకరికి నీ మూత్ర పిండమును దానము చేసినప్పుడు కూడ అన్నే పాయింట్లు నీకు ప్రదానము చేయబడుతాయి. ఈ ఆటకు అంతము లేదా చిట్టచివరి గడి అనేది లేదు – నీకిష్టమైనప్పుడు ఆటాడుట ఆపివేయవచ్చు – ఎందుకనగా – సూక్ష్మమైన చిట్కా ఒకటి ఇక్కడ చెప్పుతున్నాను, జీవితము యొక్క అంతమును పేర్కొనడానికి మేము సాహసించము. వాస్తవానికి, ఈ ఆట యొక్క వర్ణన ఇలా తెలియజెప్పుతున్నది, “ఆటాడుట ముగిసినప్పుడు . . . మహత్తరమైన రీతిలో మనుగడ నుండి *విరమించుటకు* నీకిష్టమైనది చేయు.”[i]

ఆహో, మనము ఆడుతున్న ఆటల్లో సహితం ప్రతిబింబింపబడుతున్న దృష్టికోణంలో ఇదెంత గొప్ప మార్పు!

ఈ ఆట యొక్క పున:సవరింపులు గత 200 సంవత్సరాల్లో మన సొంత సంస్కృతి ఎంతగా దారితప్పిందో చూపించు ఒక వర్ణనగా ప్రయోజనపడుతున్నవి.

ఈ ఆట మొట్టమొదట ఆరంభమైనప్పుడు, అత్యధిక సద్గుణములను సంపాదించుకొని, అత్యధిక దుర్గుణములకు దూరంగా ఉండినవాడు విజయీభవుడైన విజేతయై యుండెను. అన్నట్టు, మనమిక్కడ ఒక విషయం గ్రహించాలి. ఏమంటే, సద్గుణములు మరియు దుర్గుణములు అని ఎవరు నిర్ధారించారు? దేవుడే నిర్ధారించాడు. ఔను, ఆయన మన ప్రయాణమంతటిలో జీవిత ఆట యనెడు నావ చుక్కానిని తన అధీనంలో ఉంచుకొంటున్న నౌకాధిపతియై యున్నాడు.

కాని దేవుడు పక్కకు తోసివేయబడ్డాడు. సద్గుణములు మరియు దుర్గుణములు, సోమరితనము మరియు అవమానమునకు బదులుగా సాహసము మరియు శ్రామిక జీవితమునకు సంబంధించిన నైతిక వ్యక్తీకరణములయ్యాయి. ఎందుకనగా నీవేంచేసినప్పటికిని – ఆట ముగిసే సరికి అత్యధిక సొమ్మును గెలుచుకొన్న విజేతవై యుండాలని నీవు ఆశించావు.

మరియు నీ దగ్గర సొమ్ము సమృద్ధిగా ఉన్నంత వరకు విమర్శ దినము నీకొక సమస్య కాదు.

ఇక చివరగా, మనకిష్టమైనది చేయడానికి ఎంపిక చేసుకొనవచ్చునని మనమందరము ప్రోత్సహింపబడుతున్నాము. మనము మరొకరి కొరకు త్యాగపూరితమైనది ఏదేని చేసినప్పుడు, నీటిలో దూకడానికి ఎన్నుకొన్నప్పటివలెనే, మనము తగిన విధంగా ప్రతిఫలమియ్యబడుతాము.

నీవేంచేసినా, నీవు ఒకానొకనాటి విరమణ కొరకు జీవిస్తున్నావనే విషయాన్ని జ్ఞాపకముంచుకోవాలి. . . అదే అన్నిటి అంతము. సమస్తము – నీవు వేసుకొన్న ప్రణాళికలు, తీసుకొన్న తీర్మానములు మరియు పెట్టిన పెట్టుబడులు, విరమణ లక్ష్యము కొరకైనవై యున్నవి. నీవు ఆర్జించగలిగినంత సొత్తుతో నీవు ఆ దశకు చేరుకోవాల్సి వున్నది గనుక ఈ ఒక్క విషయం నిశ్చయపర్చుకో.

దానికిని మరియు మరణము *తరువాత* – ఈ జీవితము తరువాత – నీకు ప్రతిఫలమియ్యబడుతుందని చెప్పిన ఆరంభ ఆటకును మధ్య ఎంత గొప్ప తేడా ఉన్నది కదా! కాబట్టి నిత్యత్వమును మరియు ఆయన యెదుట విమర్శ దినమున నిలువబడాల్సివున్న దేవునిని దృష్టిలో ఉంచుకొని జీవించు.

డబ్బుంటావా – బంగారమంటావా – ఆ దినాన, బంగారం ప్రధాన బాటపక్కన నుండు కాలి బాటను మించినదై యుండదు.

నైతిక విలువలు పోగొట్టుకొనబడుట మరియు నీతిమాలిన దుర్గుణముల జాబితాను తయారుచేసుకొను సాహసమును కూడగట్టుకొనుట మన సంస్కృతిని బహుగా ప్రభావితం చేసింది, చేయలేదంటారా?

కొన్ని నెలల క్రితమే లండన్‌లో చెలరేగిన అల్లరుల దృష్ట్యా, అల్లరి చిల్లర పనులు చేయడం కేవలము పాశ్చాత్య ప్రపంచమందంతటా గల నైతిక విచ్ఛిన్నతకు ఒక సూచనయై యున్నదని చెప్పడానికి గ్రేట్ బ్రిటన్‌లోని మతసంబంధమైన ఒక నాయకుడు సాహసించాడు.

వాల్ స్ట్రీట్ మాస పత్రికలో ఒక ప్రకటన ఇలా ప్రచురింపబడింది: "పాశ్చాత్య ప్రపంచమందంతటను వ్యాపించిన అభిలాషితాలోచనలతో కూడిన ఒక సునామీ చోటుచేసుకొన్నదని ఈ నాయకుడు చెప్పాడు. ఈ సునామీ జాబితాలో, వివాహము గూర్చిన బాధ్యత లేకుండానే నీవు లైంగిక సంభోగ సంబంధములు కలిగియుండవచ్చు; పిల్లల పెంపకము లేదా శిశుసంరక్షణ గూర్చిన బాధ్యత లేకుండానే పిల్లలను కనవచ్చు; పౌరసత్వ బాధ్యత లేకుండా సామాజిక వ్యవస్థను కలిగియుండవచ్చు; నీతిని గూర్చిన బాధ్యతలేకుండా స్వేచ్ఛ కలిగియుండవచ్చు మరియు పని చేయాల్సిన బాధ్యత లేకుండా స్వాభిమానము కలిగియుండవచ్చుననే మున్నగు అభిలాషితాలోచనలున్నాయి."

బ్రిటన్, ఐరోపా మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో సహితం మతమనేది ప్రాచీనకాలమందలి పాత విషయమైపోయింది, నీవు దానికి యోగ్యుడవు కాబట్టి దానిని కొనుగోలు చెయ్యి, వాడుకో, ధరించు, దంబముగా ప్రవర్తించు అనే విషయాల సంస్కృతి గూర్చి ప్రతికూలమును ప్రకటించు గొంతేదియు లేదు. నీతి, కాలం చెల్లినదయ్యింది; మనస్సాక్షి, పిరికివారికి చెందినదయ్యింది; మరియు ఒకడు తన జీవితంలో అనుసరించాల్సిన ఒకే ఒక్క అవహేళనచేయు ఆజ్ఞ నీవు దొరికిపోవు అనేది సందేశమై యున్నదని" కూడ అతడు చెప్పాడు.

ఇంకా, హార్వార్డ్ చరిత్రకారుడు నియాల్ ఫెర్గూసన్ ఇటీవలనే రచించిన "నాగరికత" ("Civilization") అనే పుస్తకంలో ఒక మనోహరమైన భాగమున్నదంటూ, దానిలో నుండి ఉల్లేఖించి ఇలా చెప్పాడు, 'పాశ్చాత్య దేశాలు ప్రపంచ వేదిక మీద వాటి అగ్రగణ్యతను నిర్వహించగలవా లేక అవి క్షీణించిపోతున్న నాగరికతను ప్రదర్శిస్తున్నాయా' అని ఫెర్గూసన్ అడుగుతున్నాడు.'

పాశ్చాత్య దేశాలకు ఇంతటి ప్రధానాధిపత్యాన్ని తెచ్చిపెట్టినదేమిటో కనుగొను కార్యభారము అప్పగింపబడిన, చైనాదేశ సామాజిక విజ్ఞానశాస్త్రముల పండిత సభకు చెందిన ఒక సభ్యుని కూడ ప్రస్తావించి పలుకుతున్నాడు. అతడిలా అన్నాడు: అది మీ యుద్ధోపకరణములై యుండెనని మొదట మేమనుకొన్నాము; ఆ తరువాత, అది మీ ప్రజాస్వామ్యమై యుండెనని అనుకొన్నాము; ఆ తరువాత, అది మీ ధనస్వామికమై యుంటుందని చెప్పుకొన్నాము. కాని మీకు అంతటి ప్రధానాధిపత్యాన్నిచ్చింది మీ మతమే అని గతించిన కొన్ని దశాబ్దాలుగా మేము తెలుసుకొన్నాము" అని చెప్పుతున్నాడు.

ఇతడు గమనించిన, గ్రహించిన విషయాలు జ్ఞానోదయముతో కూడినవై యున్నవి, కాని అతని సమాధానం ముందుచూపు లేనిదై యున్నది.

పరిష్కారము మతము కాదు౼ వాస్తవానికి, లోకం ఇదివరకంటే కంటె ఇప్పుడే ఎక్కువ దైవభక్తిగలదయ్యిందని నేను తర్కిస్తాను. మతం, ఒక పెద్ద వ్యాపారం.

పౌలు ఏథెన్సు పట్టణంలోనికి చేరుకొన్నప్పుడు, ఆ పట్టణం ఎంత దైవభక్తిగలదై యుండిందో అతడు వ్యాఖ్యానించాడు – ఎక్కడ చూచినా దేవుళ్లు, దేవతల విగ్రహాలే కనబడుచుండినవి. వాస్తవానికి, ఇన్ని ప్రతిమలు నిలబెట్టినప్పటికిని యింకా ఏ దేవతనైనా తప్పిపోయామేమో అన్నంతగా వారు భయపడుచుండిరి, గనుక వారికి తెలియని దేవుని పేరిట ఒక బలిపీఠమును నిలబెట్టారు.

యుగయుగాలకు సంబంధించిన దేవునిని – సృష్టికర్తను – మానవులను అల్లరులు మరియు అల్లరులతో కూడిన జీవితములో నుండి మాత్రమే కాదు, గాని నిరర్థకమైన మతము నుండి విమోచించుటకు ఆయన కుమారుడు ఈ లోకమునకు వచ్చిన దేవునిని పౌలు వారికి పరిచయం చేశాడు.

అపొస్తలుడైన పౌలు అండదండలలో, సంరక్షణలో ఉండిన యౌవనులలో ఒకడు వాని పరిచర్యను క్రేతు అనే ద్వీపము మీద మొదలుపెట్టినప్పుడు – మతము మరియు

మతసంబంధమైన పౌరాణిక గాథల చేత అతడు చుట్టుముట్టబడ్డాడు; అబద్ధమాడుట మరియు మోసం చేయుట వారుండిన పరిస్థితుల్లో భాగమై యుండిన సాపేక్షమైన సంస్కృతి లోనికి అతడు ముంచివేయబడ్డాడు.

గెల్చుకోడానికి సద్గుణాలేవీ లేవు. ఎవరినైనాగాని నిదానింపజేయడానికి దుర్గుణాలేవీ లేవు; ఎవరి విషయాలు వారే చూచుకోవాలి, ఇతరుల గూర్చి పట్టించుకోనవసరము లేదు.

ఇది ఇలా వుండగా, మరొక మతమనేది ఖచ్చితంగా జవాబు కాదు. జవాబు, యేసు క్రీస్తు సువార్తలో మాత్రమే సీమితమైన, ఆధ్యాత్మిక సంస్కరణయై యుండింది.

అందుచేత, తాను తీతుకు వ్రాసిన ఉత్తరము ద్వారా పౌలు తనను తాను క్రేతులోని సంఘాలకు పరిచయము చేసుకొనుచున్నట్టు – మీ సావధానాన్ని అక్కడికి మళ్లించాలని నేను మిమ్ములను ఆహ్వానిస్తున్నాను – అతడు చాలా బలమైన మనోభావాలుగల వ్యక్తియని తీతునకు మరియు సంఘాలకు తెలియజెప్పుతున్నాడు.

వాస్తవానికి, ఒకని జీవితాన్నే మార్చివేసేంతటి బలమైన మనోభావాలతో అతడు తనను తాను వర్ణిస్తాడు. మరియు అతని సంబంధాలు, కష్టపడి పనిచేయడమనే నియమము స్వత:స్సిద్ధంగా ప్రతిఫలమునకు యోగ్యమైనదనే అతని పని తీరు, అతని దృష్టికోణం, మరియు మొత్తంమీద అతని జీవితమునే అతడు వర్ణిస్తాడు.

క్రైస్తవుడు ఎప్పుడైనాగాని తన ప్రపంచాన్ని ప్రభావితం చేయాలని నిరీక్షించుచున్నట్లయితే, బలమైన ఈ మనోభావాలు మన సొంతం కావాలి.

### 1. దేవుని చేత ఏర్పరచుకొనబడినవాడై యుండుట గూర్చిన బలమైన మనోభావం

నీవు దీనికి ముందటి పాఠమును చదివియున్నట్లయితే, మొదటి వచనములో పౌలు తనను తాను 'దేవుని దాసుడు' అని పరిచయం చేసుకొనిన విషయం నీకు జ్ఞాపకమొస్తుంది.

*డులోస్* అనే పదం, "జీతబత్తెములు లేని దాసుడు" అని అనువదింపబడిన, స్వయం వెల్లడింపుతో కూడిన మొదటి పేరులో అగపడుతుంది.

ఆంగ్ల భాష, "బానిస" అనే మాటకు బదులుగా, "దాసుడు" అనే పదమును ప్రయోగించడం ద్వారా ఇట్టి అనువాదమును శతాబ్దాల తరబడి ఇతోధికంగా పలుచన చేయడానికి ప్రయత్నించినదని మనమింతకు మునుపు అధ్యయనం చేసిన విషయాన్ని మీరు ఎన్నటికిని మర్చిపోరని నేనాశిస్తున్నాను.

అయితే, వాస్తవం, వాస్తవంగానే నిలిచిపోతుంది. 'దాసుడు' అని అర్థమిచ్చు పదాలు గ్రీకు భాషలో ఎన్నో వున్నాయి, గనుక *డులోస్* అనే పదం వాటిలో ఒకటి కాదు.

*డులోస్* అనగా, బానిస అని అర్థం.

మొదటి శతాబ్దము మొదలుకొని ఈ శతాబ్దము వరకు కూడ, బానిసకును దాసునికిని మధ్య గల వ్యత్యాసంలో మార్పేమీ రాలేదు – దాసుడు, కూలీకి పనిలో పెట్టుకొనబడుతాడు; బానిస, యజమానుని సొంతం.

బానిసకు తన సొంత హక్కులుగాని లేదా ఇష్టాయిష్టాలుగాని ఏవీ లేవు. తన యజమానుని ఇష్టమును/చిత్తమును నెరవేర్చడమే, బానిస ఇష్టమై/చిత్తమై యుండింది. కాబట్టి పౌలు జీవితాన్ని అధ్యయనం చేయండి. "నేను దేవుని దాసుడను (బానిసను") అని చెప్పినప్పుడు, అతడు అక్షరాలా దానిని మన:పూర్వకంగా భావించాడనే విషయాన్ని మీరు కనుగొంటారు.

అయితే, ఇది కేవలము అపొస్తలుడైన పౌలు కొరకు మాత్రమే కాదు. దేవుడు మనలను కూడ కూలీకి పెట్టుకొనలేదు. మనము వేళ మీరిన అతిరిక్త పని వేళల గూర్చి మన అసంతుష్టిని వెలిబుచ్చడానికి, లేదా బేరమాడి మరి ఎక్కువ కూలీ కొరకు లేదా ఉత్తమమైన జీవన పరిస్థితుల విషయంలో, లేదా ఆరోగ్యమును గూర్చిన మంచి రిపోర్టులు లేదా మన చుట్టూర ఉన్నవారు మన యెడల మంచిగా మెలగడం గూర్చి రాజీకుదుర్చుకోడానికి మనకెలాంటి హక్కు లేదు.

మనము కూలీకి పెట్టుకొనబడలేదు. మనము మన సొత్తై యుండకుండునట్లు, *విలువపెట్టి కొనబడినవారమని* పౌలు వ్రాస్తున్నాడు (1 కొరింథీ. 6:20).

ఆ తరువాత, అతడు *ఒక అపొస్తలుడు*గా యేసు క్రీస్తు కొరకు వార్తాహరుడైన పిల్లవాడు.

సందేశము మరియు వార్తాహరుడుగా ఉండుటకు అతడు పిలువబడిన పిలుపును గూర్చి అతడు బలమైన మనోభావంగలవాడై యుండెను.

పౌలు నిర్మొహమాటంగా ఆతురతతో జీవించాడు.

ఒకానొక దినాన నేను మరొక వాహనం వెనుక వెళ్తుంటిని. ఆ వాహనం పైకప్పు మీద ఉండిన గడమంచెల మీద కొన్ని నిచ్చెనలు ఉంచబడినవి. వెనుక తలుపులకు మరియు కంపన బలమును తగ్గించు సాధనమునకు చిందరవందరగా చల్లబడిన రంగుండింది. ఇవన్నీ చూస్తుంటే, ఆ వాహనం ఏదో రంగులమ్మే సంస్థకు చెందినదని అర్థమయ్యింది. ఆ వాహనం వెళ్లుచుండిన మార్గం గంటకు 60 కి.మీ. వేగంతో వెళ్లాల్సినదై యుండింది, అయితే ఆ వాహనచోదకుడు గంటకు 50 కి.మీ. వేగంతో వెళ్తున్నాడు.

ఇది క్షమింపబడరాని పాపము.

నేను చాలా దూరం వరకు ఆ వాహనం వెనకాలే తక్కువ వేగంతో వెళ్లాల్సి వచ్చింది. అతడేమో వేగం పెంచడాయె! కనీసం ప్రక్కకైనా తొలగి నాకు దారి ఇవ్వచ్చు కదా, అదీ చేయడంలేదు. అది అతనికి ఆదివారంనాటి చోద్యంతో కూడిన చోదనం మాదిరి ఉండింది. చివరకు ఒకానొక చోట నేనతన్ని దాటి వెళ్లడానికి అవకాశం లభించింది. ఎలా దాటగలిగానా అని మీరు ఆశ్చర్యపడుతున్నట్లయితే, చట్టపరంగానే దాటివెళ్లాను సుమా! వాహనాన్ని ఒక యౌవనుడు తోలుచుండినాడు. వాహనము యొక్క తలుపు అద్దాన్ని క్రిందికి దింపాడు...... తన లోకం, తనదే! హాయిగా, ఆడుతూ పాడుతూ వెళ్తున్నాడు.

ఆ యౌవనున్ని దాటి వెళ్లిపోతుండగా, నేను నా నవ్వును ఆపుకోలేకపోయాను. 'ఈ పిల్లాడు ఈ ప్రపంచంలో ఎక్కడున్నాడో ఏమో' అని వాని పైఅధికారి అనుకొనుచుండవచ్చు. విషయమేమంటే, ఈ పిల్లవానికి గంటల ప్రకారం డబ్బులు చెల్లింపబడుతాయి. ఆ పిల్లాడు చేయుచుండిన పనిలో అతని సొంతమంటూ ఏదీ లేదు. నిదానంగా వెళ్లడంలోనే అంతా సవ్యంగా సాగిపోతున్నది.

అపొస్తలుడైన పౌలు మాత్రమే దేవుని చేత సొంతం చేసుకొనబడలేదు, అతనికి వచ్చిన పిలుపు సహితం దేవుని సొంతమే.

నేను ఇవన్నీ అయియున్నాను. ఎందుకు? *1-4 వచనాల్లోని* మొదటి వాక్యం చూడండి, *దేవుడు ఏర్పరచుకొనినవారి విశ్వాసము నిమిత్తము.*

ఈ గ్రీకు పదబంధము యొక్క నిర్మాణము – *కటా* అనే గ్రీకు పదము "నిమిత్తము" – "విశ్వాసము నిమిత్తము" అని అనువదింపబడింది. ద్వితీయావిభక్తి (కర్మకారకం), (పౌలు మనస్సులో ఉన్న) లక్ష్యము వైపు చూపిస్తుంది.[iii]

అనగా, "నేను బలమైన నా మనోభావంగా ఉంటున్న ఈ లక్ష్యము నిమిత్తము, అనగా దేవుని చేత ఏర్పరచుకొనబడినవారి విశ్వాసము నిమిత్తము, దేవుని బానిసను, క్రీస్తు అపొస్తలుడను" అని పౌలు చెప్పుతున్నాడని మరొక మాటలో చెప్పుకొనవచ్చు.

ఈ ప్రసంగ ప్రధానాంశాన్ని మళ్లీ 13-14 వచనాల్లో, సంఘములో ఎవరెవరైతే కల్పనా కథలను అనుసరిస్తున్నారో వారు *విశ్వాస విషయమున స్వస్థులగు* నిమిత్తము వారిని సరిదిద్దుమని తీతుకు చెప్పుతున్న సందర్భంలో ఎత్తిపట్టి చూపిస్తున్నాడు.

*2వ అధ్యాయం 2వ వచనంలో, వృద్ధులు విశ్వాస విషయములో స్వస్థబుద్ధిగలవారై యుండాలని అతడు వారిని మందలిస్తున్నాడు.*

ఓడ లంగరు వేయబడినట్టు, యథార్థమైన విశ్వాస విషయములో సుస్థిరంగా నిలిచియుండవలెను.

విశ్వాస విషయమైన మన స్వస్థబుద్ధిని మన తరువాతి తరములోని విశ్వాసులకు – సార్వత్రిక క్రైస్తవులకు –

అందజేయుటకుగాను మనము ఎంత బలమైన మనోభావంగలవారమై యున్నాము?

డి. ఎల్. మూడీగారి (1837–1899) గూర్చిన కథను నేను గత ఆదివారంనాడు గ్రీన్‌హౌజ్ తరగతితో పంచుకొన్నాను. ఇతడొక పేరుప్రఖ్యాతులుగాంచిన సువార్తీకుడు. మనకిప్పుడు సుపరిచితమై యున్న మూడీ బైబిల్ ఇన్‌స్టిట్యూట్, మూడీ ప్రెస్ స్థాపింపబడునట్లు ప్రభువతనిని వాడుకొన్నాడు. ఇంగ్లండు మరియు అమెరికా దేశాల్లో చోటుచేసుకొనిన క్రైస్తవ మత మహోద్యమములలో ఇతడు బోధించాడు. అతని ద్వారా స్థాపింపబడి, 'మూడీ సంఘం' అని పేరు పెట్టబడిన సంఘానికి ఇప్పుడు Erwin Lutzer కాపరిగా ఉంటున్నాడు.

ఒక యౌవనునిగా 1800 సం॥ల మధ్య కాలంలో, డి. ఎల్. మూడీ తన స్వస్థలంలోని సంఘంలో సభ్యత్వం కొరకు అర్జీ పెట్టుకొన్నాడు. ఆ రోజుల్లో, ఇలా అర్జీ పెట్టుకొన్నవారి సువార్త అవగాహన ఎంత మెరుగైనదై యున్నదో వివేచించడానికి, సభ్యత్వం ఇవ్వబడక మునుపు అభ్యర్థి సంబంధిత డీకనులతో మౌఖిక పరీక్షకు హాజరుకావలసి యుండింది. డీకనులు ముఖాముఖీ భేటీ నిర్వహించారు. మూడీకి సువార్త గూర్చి చాలినంత జ్ఞానం లేకుండిన దానినిబట్టి మూడీకి సభ్యత్వం ఇవ్వబడలేదు.

అయితే వారు అతనిని అంతటితో విడిచిపెట్టలేదు. ఒక సంవత్సరంపాటు దేవుని వాక్యమునకు సంబంధించిన ఒక పాఠ్యక్రమ అధ్యయనాన్ని నిర్వహించారు. ఆ మీదట మళ్లీ పరీక్షించారు. అప్పటికి సంతృప్తిచెందిన అధికారులు అతనికి బయటికి ప్రకటింపబడని ప్రశ్నార్థకంతో – దీనిని అర్థం చేసుకొనండి అని – సభ్యత్వమునిచ్చారు.

ప్రజలు సువార్తను యథార్థంగా అర్థంచేసుకొని, ఆ తరువాతనే నమ్ముతున్నారని తెలుసుకోడానికి ఈనాటి ఎన్ని సంఘాలు శ్రద్ధ వహిస్తున్నాయి? సగటు సంఘం, "మీరు నమ్మితే చాలండి .... మాతో కూడ చేరిపోతే చాలు .... దశమ భాగమిస్తామని ప్రతిజ్ఞబూనండి .... సంఘ సభ్యులందరితో మంచిగా మెలగండి" అని చెప్పుతున్నది.

ఒకరిని సంఘంలోనికి చేర్చుకొనుటకు అనుమతింపక మునుపు, విశ్వాస విషయమైన సిద్ధాంతముల గూర్చి ఒక స్థాయి మేరకు అవగాహన ఉండాలని ఈనాటి సంఘం కోరినట్లయితే పరిస్థితి ఎంత మెరుగుపడినదై యుంటుందో ఒకసారి ఊహించుకొనండి!

నేను చదివితే బాగుంటుందని నాకు ఎవరో ఒకరు ఒక పుస్తకాన్ని సిఫారసు చేశారు. దానిని తెప్పించుకొన్నాను. ప్రధానాంశాలను పైపైన సంగ్రహించాను, ప్రయోజనంలేదని దూరంగా పారేశాను.

పుస్తకం మాత్రం, దాని శీర్షికకు తగ్గట్టున్నది. దానినొక పాస్టరు రచించాడు. అతడు ఉదారవాద సాంప్రదాయిక క్రైస్తవ సంఘానికి చెందినవాడు. దాని శీర్షిక, "నేను అత్యల్పమైన విషయాన్ని నమ్మినప్పటికిని, క్రైస్తవుడనై యుండగల విషయమేమిటి?"

'నేను అత్యల్పమైన విషయాన్ని నమ్మినప్పటికిని, క్రైస్తవుడనై యుండగల విషయమేమిటి?" పొరపాటుపడని బైబిలు వాస్తవానికి ప్రామాణికమైన విశ్వాసమునకు హానికరమైనదై యుంటున్నదని రచయిత వ్రాశాడంటే, ఆశ్చర్యమేమీ లేదు.

అతడు ప్రాథమికంగా స్వలింగసంపర్కమును సమర్థించుచుండెను; సృష్టి పరిణామ సిద్ధాంతం పక్షంగా వాదించుచుండెను; నరకము యొక్క అక్షరార్థమైన, నిత్య స్థితిని ఒప్పుకొనకుండెను; అవిశ్వాసులు సహితం పరలోక రాజ్యంలో ప్రవేశించవచ్చునని, మొ॥ సూచించుచుండెను.

ఈ పుస్తకం జాన్ నాక్స్ ముద్రణాలయం వారిచే ప్రచురింపబడిందని నేను తెలుసుకొన్న విషయం హాస్యాస్పదమైనదై యున్నది – జాన్ నాక్స్, స్కాట్లండు దేశ సంఘ సంస్కరణకర్త, ఈ విషయం తెలిస్తే, తన సమాధిలో నిర్విరామంగా దొర్లుతుంటాడు.

"నేను అత్యల్పమైన విషయాన్ని నమ్మినప్పటికిని, క్రైస్తవుడనై యుండగల విషయమేమిటి?" అనేది ప్రశ్న కాదు.

ఇది, పెళ్లి సమయంలో, ప్రమాణాలు చేయవలసి వచ్చినప్పుడు, అల్టరు దగ్గర, పెండ్లి కుమారుడు, "నేను అతి తక్కువ ప్రమాణాలు చేసినప్పటికిని, నీ భర్తనై యుండగల ప్రమాణాలేంటి?" అని అడిగినట్టున్నది.

నేను నీ తండ్రిగా అతి తక్కువగా చేసినప్పటికిని, నీ తండ్రినై యుండగల విషయమేమిటి?

"నా ఉద్యోగంలో, అతి తక్కువ పనులు చేసినప్పటికిని, నా ఉద్యోగాన్ని కాపాడుకొనగల విషయాలేమిటి?"

"నేను అత్యల్పమైన విషయాన్ని నమ్మినప్పటికిని, క్రైస్తవుడనై యుండగల విషయమేమిటి?"

యథార్థమైన విశ్వాసులై యుండినవారి విశ్వాస విషయమైన స్వస్థబుద్ధిని మరి ఎక్కువ బలపర్చడానికి అపొస్తలుడైన పౌలు బలమైన మనోభావంగలవాడై యుండెను.

కాబట్టి, "నేను క్రైస్తవుడను కాబట్టి నేను నమ్మవలసిన అత్యధికమైన విషయాలేమిటి?" అనేది అసలు ప్రశ్న.

దేవుడేర్పరచుకొనినవారి విశ్వాస సంబంధమైన విషయాలను మరియు సారమును అభివృద్ధిచేస్తూ వారిని బలపర్చాలనే బలమైన మనోభావం కలిగియున్నాడని పౌలు మనకు ఈ పత్రిక ప్రారంభంలోనే సెలవిస్తున్నాడు.

అతడు సువార్త కోసం బ్రతికాడు. క్రీస్తు శరీరం ఆతని బలమైన మనోభావమై యుండింది. అతడు పయనించుచుండిన ఓడ బద్దలయ్యింది, తన ప్రాణం కోల్పోవునంతగా రాళ్లతో కొట్టబడ్డాడు, దెబ్బలు తిన్నాడు, చెరసాలపాలయ్యాడు, చివరకు క్రీస్తు సువార్తను మరి ఎక్కువ వ్యాపింపజేస్తూ, క్రీస్తుకు చెందినవారి విశ్వాసమును మరి ఎక్కువగా బలపరచ్చవలెనను ఇట్టి బలమైన మనోభావాన్నిబట్టి హతసాక్షిగా హతమార్చబడ్డాడు.

పౌలు, విశ్వాస విషయమైన – *దేవుడు ఏర్పరచుకొనినవారి విశ్వాసము నిమిత్తమైన* స్వస్థబుద్ధి గూర్చి బలమైన మనోభావంగలవాడై యున్నాడనే విషయాన్ని గమనించండి.

ఈ పదజాలం గత శతాబ్దాల్లో అత్యధిక కదుపుమంటను కలుగజేసింది, కదా? దేవుడేర్పరచుకొనిన అనే పదజాలం, *ఎలెక్టోస్* అనే పదము నుండి ఉత్పత్తి యుగుచున్నది. ఈ పదము నుండి మనము ఏర్పరచుకొనబడిన అని అర్థమిచ్చు *ఎలెక్ట్* అనే పదాన్ని పొందుతున్నాము.

బహుశా, రక్షణ అనే నాణెము యొక్క ఇరువైపులను అర్థం చేసుకొనడం సహాయకరంగా ఉంటుంది.

ఈ నాణెములోని ఒక ప్రక్క దేవుని దృష్టికోణాన్ని (ఇది ఎల్లప్పుడు ఒక మర్మంగానే మిగిలియుంటుంది!) వ్యక్తం చేస్తుంది. రెండవ ప్రక్క మానవుని దృష్టికోణాన్ని నివేదిస్తుంది. సంబంధిత కోణం గూర్చి మనము చాలినంత ప్రావీణ్యతను సులభంగా సంపాదించుకొన్నాము.

రక్షణ అనేది, క్రీస్తు మరియు ఆయన యొక్క పెండ్లి కుమార్తెయైన సంఘం దృష్ట్యా వర్ణింపబడింది, గనుక రక్షణ గూర్చి ఈ క్రింది కోణాల్లో ఆలోచించండి: 1. మొదటిది, ఇది సార్వభౌముడైన దేవుని ప్రతిపాదన. 2. రెండవది, దీనిని అంగీకరించుటకు పాపి ఇష్టపడుతున్నాడు.

శ్రోతలను అడుగుతానుండండి? మీలో ఎంత మంది మీ భార్యల యెదుట మీ 'వివాహ ప్రతిపాదనను' చేశారు? ఇదొక కుయుక్తితో కూడిన ప్రశ్న కాదు.

మీలో ఎంత మంది మీ ప్రియురాలితో ఈ విధంగా పలికారూ "నేను ఎప్పటికైనాగాని నిన్ను వివాహం చేసుకోడానికి అర్హుడను కానప్పటికిని, నీవు నన్ను వివాహం చేసుకొంటావా? నీవు నా భార్యవై ఉంటావా?!"

అప్పుడు ఆడవాళ్లందరు, ఆమేన్" అని పలికారు. మీరు సరిగా అర్థంచేసుకొన్నారు!

ఇదంతా ఇలా పనిచేస్తుంది – ప్రతిసారి కాదు, కాని అత్యధిక సందర్భాల్లో పనిచేస్తుంది.

ఎట్టకేలకు పురుషుడు, ఈ స్త్రీ, ఈ జీవి పరవశముతో కూడిన ఆనందమును కలుగజేస్తూ, ఉద్రేకమును పుట్టించు

జటిలత్వముగలదై యున్నదని (నేను దేవుని ఆరోగ్యకరమైన ఆలోచనను బోధిస్తున్నానంతే) – గ్రహించి, 'ఈమె, నేను తనతో కూడ జీవించాలని ఆశిస్తున్న వ్యక్తి కాదు – ఈమె లేకుండా నేను జీవించలేని వ్యక్తియై యున్నదని' తనలోతాననుకొంటాడు.

అప్పుడు, పురుషులందరు, "ఆమేన్" అని పలికారు.

నీవు వాస్తవంగా ఆమెతో ప్రేమలో పడలేదు, నీవు వాస్తవానికి ఆమెను ప్రేమించాలని ఎంపికచేసుకొంటున్నావు, భవిష్యత్తులో నీ భార్య ఆమెయే అని నీ మనస్సును నిబ్బరం చేసుకొంటున్నావు!

కాబట్టి, నీవు ప్రతిపాదిస్తున్నావు.

ఆమె కూడ ఇదే తుది నిర్ణయానికి వచ్చింది. నీవే ఆమె ఎంపికచేసుకొనిన వ్యక్తివి.

కాని, ఒక మాట. మీరు ఎంపికలు చేసుకొన్నంత మాత్రాన మీ వివాహం జరిగిపోలేదు.

ఎవరో ఒకరు ప్రతిపాదించాల్సి వుంది. అది జరిగిపోయింది గనుక మీరిప్పుడు ఈ స్థితిలో ఉన్నారు.

నీ ప్రతిపాదనను ఆమె అంగీకరించింది.

పెళ్లి రోజునాడు, 'నీవు అతన్ని ఎంపికచేసుకొన్నావా?' అని నేను పెండ్లి కుమార్తెను అడుగుతాను. అమె ఏమంటుంది? "అందులో అనుమానమేమున్నది, ఔను, సహజంగానే నేనతన్ని ఎంపికచేసుకొన్నా"నంటుంది.

అదే విధంగా నేను పెండ్లి కుమారున్ని అడిగినట్లయితే, అతడు కూడ, "అందులో అనుమానమేమున్నది, ఔను, సహజంగానే నేనామెను ఎంపికచేసుకొన్నా"నంటాడు.

కాని ఈ సంఘటనల వరుస క్రమం ప్రకారం, అతడు నిన్ను ప్రతిపాదించాడు, నీవతని ప్రతిపాదనను అంగీకరించావు. ఇది మీ వివాహమునకు దారి తీసింది.

ఎంపికచేసుకొనుట అనేది, దేవుడు తన కుమారుని కొరకు ఏర్పరచుకొనిన పెండ్లి కుమార్తెతో జరుగు వివాహము విషయమై ఆయన ప్రారంభించిన ప్రతిపాదనయై యున్నది. ఇది వాస్తవానికి, కుదిరించబడిన వివాహం.

ఏదేమైనప్పటికిని, దేవుని ప్రతిపాదనకు ప్రతిస్పందించని పెండ్లి కుమార్తె పక్షమున వచ్చిన బృందములోని ఏ ఒక్కరైనను పరలోకమునకు వెళ్లరు. నీవు ఆయన ప్రతిపాదనను అంగీకరించాలి . . . "అంగీకరిస్తున్నాను" అని నీవు యేసుతో చెప్పాలి!

*ప్రభువు నామమునుబట్టి ప్రార్థనచేయువాడెవడో వాడు రక్షింపబడును (రోమా 10:13).*

దేవుని ప్రారంభ ప్రతిపాదనలోగల మర్మమేంటో కనుగొనడానికి ప్రయత్నించదలచినట్లయితే, నీవు రాత్రంతా గడుపవచ్చు. నేనైతే, పౌలుతో, గొప్ప వేదాంతవేత్తతో చేరిపోతాను. అన్నట్టు, నేను వారికి క్రీస్తును గూర్చి తెలియజెప్పినవాడనై యుండు ప్రత్యేకావశామును విశ్వసించువారు నాకు ఇచ్చునట్లు వివాహ ఒప్పందానికి సంబంధించిన షరతులను తెలియజెప్పుటలో, పౌలు ఈ భూగ్రహంపైన ఒక అతి గొప్ప సువార్తీకుడై యుండెను.

అవిశ్వాసి, తానెన్నడును వినని ఒకరిలో విశ్వాసముంచనేరడని కూడ పౌలు, రోమీయులకు వ్రాసిన పత్రికలో సెలవిచ్చాడు. అందుకే ఇటువంటి వారికి ఒక వార్తాహరుడు అవసరమవుతాడు. వినుట వలన విశ్వాసము కలుగుతుంది. వినుట, క్రీస్తును గూర్చిన మాట వలన కలుగుతుంది (రోమా 10:17).

అవిశ్వాసులు పెండ్లి కుమారుని – యేసు క్రీస్తును – గూర్చిన వర్తమానమును విననంత వరకు వారు వివాహ ప్రతిపాదనను అంగీకరించనేరరు.

ఇక్కడ నేనొక విషయాన్ని కలుపుతున్నాను. ఏర్పరచబడినవారిలో నీవు కూడ ఒకడవని నీకెలా తెలుస్తుంది? వాస్తవానికి, సులభంగా తెలుసుకోవచ్చు. నీవాయన ప్రతిపాదనను అంగీకరించావా? "అంగీకరిస్తున్నాను" అని నీవు యేసుతో చెప్పావా? యేసు క్రీస్తును గూర్చిన సువార్తతో ముడిపడి యున్న వివాహ ప్రతిపాదనను నీవు అంగీకరించావా?

నీవు అంగీకరించి యున్నట్లయితే, 'ఏర్పరచుకొనుట'కు సంబంధించిన సిద్ధాంతము నిన్ను సూచిస్తున్నది.

ఏర్పరచుకొనుటకు సంబంధించిన సిద్ధాంతం, పెండ్లి కుమార్తెను మిరుమిట్లుగొలిపెడి ఆకర్షణతో వశీకరించుకోడానికి ఉద్దేశింపబడింది – ఆయన నన్ను ఏర్పరచుకొన్నాడు అని ఆమె ఒప్పుకొంటుంది.

'నీవు ఎంపికచేసుకొనని ఇతర స్త్రీలనందరిని నేను నా మనస్సులో నుండి తొలగించుకోలేకపోతున్నాను. వారిని నీవు ఎందుకు ఎంపికచేసుకొనలేదో నాకేమీ అర్థమవడం లేదు, నేను కలవరపడుతున్నానని' దేవాలయములోని వివాహ వేదిక మీదికి వచ్చిన ఏ స్త్రీయైనను ఆమెకు కాబోయే భర్తతో చెప్పదు.

ఈ సిద్ధాంతమునకు సంబంధించిన ఏ విషయమైనను కేవలము పెండ్లికుమార్తెకు దిగ్భ్రమ మరియు ఆశ్చర్యము కలిగించుటకు కాదు – ఆయనే నన్ను ఏర్పరచుకొన్నాడని పెండ్లి కుమార్తె చెప్పుతుంది.

ఈ విషయం నాకు వాస్తవంగా అర్థమగుటలేదు, కాని ఇది అద్భుతకరమైన విషయంగా లేదా?

ఒక మాట. నేను రేపటి దినాన చేయబోయే పాప ప్రాయశ్చిత్తము కొరకైన మూల్యమును యేసు క్రీస్తు 2000 సంవత్సరముల నాడే ఎలా చెల్లించాడో అనేది నాకు అర్థం కావడంలేదు.

అది నాకు అర్థమవడం లేదు, కాని అది అద్భుతకరంగా లేదా?

సమాధిలో నుండు నా శరీరంలో నుండి మట్టిని ఆయన ఎలా తొలగిస్తాడో, ఆ మీదట దానిని ఎలా పున:నిర్మించి, మహిపర్చి, అమర్త్యమైన దానిగా చేసి, ఒక్క క్షణంలో దానిని నేను మరణించినప్పటి నుండి ఆయన సముఖంలో ఉండిన నా ఆత్మతో మరలా ఎలా చేర్చుతాడో నాకేమీ అర్థంకావడం లేదూ నాకర్థమవడం లేదు, కాని ఇది ఆశ్చర్యకరంగా లేదా?

"విశ్వసించువారికి సువార్త సత్యమును ప్రచురము చేయు నిమిత్తము నేను బలమైన మనోభావముగలవాడనై యున్నానని పౌలు ప్రభావవంతంగా చెప్పుతున్నాడు.

నిర్మొహమాటంగా చెప్పుకొంటే, "ఒకరు సువార్త విని విశ్వసిస్తుంటే చూడటం కంటె, దేవుని కృపతో కూడిన కార్యము ప్రారంభింపబడుట ద్వారా ఒకరి అవగాహనా కళ్లు తెరువబడటం గమనించడం కంటె ఎక్కువ కుతూహలమును కలుగజేసేది మరొక విషయం లేదు."

క్రీస్తు యొక్క రక్షణార్థమైన సువర్తమానమును లోకమునకు అందజేయడానికి మనమెంతటి బలమైన మనోభావంగలవారమై యున్నాము?

డల్లాస్ సెమినరీలో 50 సంవత్సరాలుగా బోధనాపదవిని నిర్వహించి పదవీ విరమణ చేసినవాడు, హవర్డ్ హెండ్రిక్స్, నా వలెనే దేవుని వాక్యమును చక్కగా నేర్పించాలనే బలమైన మనోభావం కలిగియుండినందుకు తన విద్యార్థులలో అధిక శాతం మంది శాశ్వతంగా కృతజ్ఞులై ఉన్నారు. అతడు రచించిన, 'జీవితములను మార్చుటకు బోధిస్తున్నాను' అనే తన స్వీయ చరిత్రలో ఇలా వ్రాశాడు, "నేను మరణించి నరకానికి వెళ్లియుండేవాడనే, అప్పుడు నా గూర్చి ప్రత్యేకించి ఎవరూ పట్టించుకొనేవారు కారని నేను గట్టిగా నమ్ముతున్నాను. నేను విచ్ఛిన్నమైన కుటుంబంలో జన్మించాను. నేను పుట్టక మునుపే నా తలిదండ్రులు విడిపోయారు. వారు కలిసి ఉండటం నేను ఒకే ఒక్కసారి చూశాను. పద్దెనిమిది సంవత్సరాల తరువాత విడాకులిచ్చే న్యాయస్థానంలో సాక్ష్యము చెప్పాలని నేను పిలుపబడినప్పుడు చూశాను.

నేను పిల్లవాడనై యున్నప్పుడు, 'అక్కడ సౌవార్తీకరణ సంఘం స్థాపించుట ఎన్నటికిని సాధ్యపడదు' అని చెప్పుకొనబడుచుండిన ఉత్తర ఫిలడెల్ఫియాలోని పొరుగువారితో జీవించాను. కాని చేయబడనేరని దాని గూర్చి ఎవరైనాగాని తీర్మానించుకొనిన ప్రతిసారి దేవుడు అత్యంత చిత్రవిచిత్రమైన హాస్యరసముగలవాడై యుండెను. క్రైస్తవులతో కూడిన ఒక చిన్న గుంపు సంఘటితమై, ఒక చిన్న ఇల్లును కొనుగోలుచేసి ఒక

సంఘం మొదలుపెట్టబడునట్లు ప్రభువు నడిపించాడు. ఈ సంఘంలోని ఒకరి పేరు, వాల్ట్. ఇతడు ఆరవ తరగతి వరకు మాత్రమే చదువుకొన్నాడు. మగ పిల్లల కొరకు తానొక ఆదివారపు బడిని మొదలుపెట్టాలని ఆశించుచుండిన విషయాన్ని ఆదివారపుబడి పైఅధికారికి తెలియజెప్పాడు. “ఇదొక గొప్ప విషయం, వాల్ట్. కాని మనకు అవకాశాలు లేవే, తెరువబడిన ద్వారాలు కనబడటం లేదే” అన్నాడు ఆ పైఅధికారి. ఏదైతేనేమి, వాల్ట్, తాను పట్టిన పట్టును విడువలేదు. గనుక ఆ పైఅధికారి, “సరే, మంచిది. వెళ్లు, ఒక తరగతిని మొదలుపెట్టు. నీవేంచేస్తావో, ఎలాచేస్తావో నాకు తెలియదు కాని నీకు కనబడినవారెల్లా నీవారే, గనుక వారందరికి నేర్పించు’ అన్నాడు. వాల్ట్ మా పొరుగు ప్రదేశానికి వచ్చాడు. మేము మొట్టమొదటిసారి కలుసుకొన్నప్పుడు, నేను పక్క వీధిలోని సిమెంటు రోడ్డు మీద గోళీకాయలాట ఆడుతున్నాను. “బాబూ, ఇలా రా నాన్నా, ఆదివారపు బడికి వెళ్తే యింకా బాగుంటుంది, వెళ్తావా?” అనడిగాడు. నాకు వెళ్లాలనే ఆసక్తి లేదు. ఎవరు ఏ మాటలు చెప్పినా, ‘బడి’ అనే మాట వినబడే సరికి, అది నాకొక దుర్వార్తయై యుండేది. కాబట్టి అతడు, “అలాగైతే, గోళీకాయలాట ఆడుకొందామా?” అన్నాడు. ఈ మాట ‘బడి’కి భిన్నంగా ఉండింది. గనుక ఇద్దరము కలిసి గోళీకాయలాట మొదలుపెట్టాము. ప్రతి ఆటలో అతనిదే పైచేయి అవుతుండినప్పటికిని, చాలా సేపు ఎంతో సంతోషంతో ఆడుకొన్నాము. అప్పటి నుండి, అతడు ఎక్కడికి వెళ్లినా, అక్కడికి నేను కూడ వెళ్లుచుంటిని. రోజులు గడిచిపోతున్నాయి. వాల్ట్, తాను నడిపించదలచిన ఆదివారపు బడి నిమిత్తము ఇరుగుపొరుగు నుండి మొత్తం 13 మంది మగపిల్లలను పోగేశాడు. మేము నలుగురము తప్ప మిగిలిన వారంతా విడిపోయిన కుటుంబాల్లో నుండి వచ్చినవారే. ఈనాడు, ఈ 13 మందిలో, 11 మంది సంపూర్ణకాల క్రైస్తవ పరిచర్య చేయుచున్నారు.

ముగింపులో, హెన్‌డ్రిక్స్ ఇలా వ్రాస్తున్నాడు. చూడండీ, ఉపదేశించాలని నాకుండిన ఆసక్తి, ఏదో ఒక ఉద్యోగానికి సంబంధించినది లేక వృత్తిపరమైనది కాదు. అది దానిని మించినదై యుండింది. అది హెచ్చుగా వ్యక్తిగతమైనదై – బలమైన మనోభావమై – యుండింది. ఎందుకనగా దేవుడు నా జీవిత పయనంలో నిబద్ధుడైన (బలమైన మనోభావంగలవాడైన) ఒక ఉపదేశకున్ని తెచ్చాడనేది ఈనాడు నా ముందున్న పరిచర్యకుగల ఒకే ఒక్క కారణమై యున్నది.

పౌలు, యేసు క్రీస్తునందు విశ్వసించువారిని విశ్వాస విషయములో సుస్థిరంగా స్థాపిస్తూ వారి విశ్వాసమును బలముగా అభివృద్ధి చేయాలనే ఇదే విధమైన నిబద్ధతగల ఉపదేశకుడై – బలమైన మనోభావంగలవాడై – యుండెను.

**2. దేవుని సత్యము విషయమైన బలమైన మనోభావం** పౌలు, దేవుని సత్యము విషయమై కూడ బలమైన మనోభావంగలవాడై యున్నాడు. *1-4 వచనములలో* ఇలా సెలవిస్తున్నాడు, ***దేవుడు ఏర్పరచుకొనినవారి విశ్వాసము నిమిత్తమును, . . . సత్యవిషయమైన అనుభవ జ్ఞానము నిమిత్తమును . . .***

అన్నట్టు, నేటి మన తరం యొక్క పదనిధికి సంబంధించినంత వరకు, ***సత్యము*** అనే పదం, అత్యధికంగా అయిష్టపడబడుతున్న పదమై యున్నది.

ఈ పదము, సద్గుణాలు ఒకరిపై విధిగా విధింపబడుతున్నాయనే అభిప్రాయాన్ని కలిగిస్తుంది. లేదా, ఇలా విధింపబడుతున్నది సద్గుణం కాదు, అదొక దుర్గుణమని కూడ సూచిస్తుంది – ఈ ఆలోచన నశించిపోవుగాక.

“సత్యము” అనే పదం ‘ఒప్పు’ను మరియు ‘తప్పు’ను సూచించుట సంభవమేనన్నట్టున్నది. ఇదొక హేతుపూర్వకముకాని వాదాన్ని సూచిస్తున్నది, కదా?

ఈ లోకం సత్యము ననుసరించి నడుచుకొనడానికి కోరుకొనడం లేదంటే, ఆశ్చర్యమేమీ లేదు. ఒకరి సత్యమును తీసుకొని దానిని ఒక అభిప్రాయంగా మార్చేస్తున్నారు. నీ దృష్టికి సత్యమైయున్న విషయం, నా దృష్టికి సత్యమై యుండకపోవచ్చు. కాబట్టి నీ అభిప్రాయాన్ని నీ దగ్గరే ఉంచుకో అనే సిద్ధాంత దోరని ఉన్నది, కాదంటారా?

అయ్యా, పౌలుగారూ, మేము *సత్యవిషయమైన అనుభవ జ్ఞానము* కలిగియుండాలనడంలో మీ భావమేమై యున్నది?

పౌలు ఇచ్చుట ప్రయోగిస్తున్న జ్ఞానము అనే పదం, మిశ్రితమైన ఒక గ్రీకు పదమై యున్నది. ఈ పదము పౌలుకు ప్రీతికరమైనది. ఇది లోపములేని, ఖచ్చితమైన మరియు సంపూర్ణమైన జ్ఞానమును సూచిస్తున్నది. పౌలు, ***జ్ఞానము*** మరియు ***సత్యము*** అనే పదములను తరుచుగా జోడిస్తుంటాడు.

అనగా, సత్యము తెలుసుకొనబడగలదై యుంటుందని అర్థం – మనము నిశ్చయపరులమై యుండవచ్చు.

మనము, సమగ్రమైన సత్యములని భావింపబడెడు విషయాలను ఒప్పుకొనకపోయినప్పటికిని, ప్రతి దినము సత్యము యొక్క ఉనికిపై ఆధారపడుతుంటాము. ఒక చిన్న గరిటె నిండా పాషాణము తీసుకొంటే అది ఒకనిని చంపేస్తుందో లేదో అనే దాని గూర్చిన అభిప్రాయం కాదిక్కడ. ఎందుకంటే, ఆ పాషాణం ఒకనిని చంపేస్తుందనేది సామాన్యమైన సత్యమై యున్నది.

సత్యము, అసత్యమైన దాని నుండి, నిశ్చితమైన అంశము మరియు అంతరముగలదై యుంటుంది.

బైబిలు, సత్యమై యున్నది. అది స్వయం ప్రామాణికమైనదై యున్నది – ఇశ్రాయేలు, ఉన్నది; సంఘం, ఉన్నది. ప్రవచనములు కోకొల్లలుగా నెరవేరాయి. యేసు క్రీస్తు ఈ లోకానికి వచ్చాడు, సిలువవేయబడ్డాడు, పాతిపెట్టబడ్డాడు, మృతులలో నుండి లేచాడు – ఆయన రాకడతో చరిత్ర గమనమే మారిపోయింది. చరిత్ర గ్రంథస్థం చేయబడుటకు, పౌలు మరియు ఇతరులు వాస్తవంగా బాధ్యులై యుండిరి.

నీవు సత్యమునకు సమ్మతింపకపోయినప్పటికిని, సత్యము, సత్యమై యుండక మానదు. నీవు సత్యమును నిర్లక్ష్యము చేసినప్పటికిని, అది అబద్ధంగా అవదు. నీవు ఇష్టపడినా, ఇష్టపడకపోయినా, దేవుడు జీవించుచున్నాడు.

ఎత్తైన ఒక కొండ మీద నున్న రోడ్డులో పయనిస్తూ క్రిందికి వచ్చుచున్నావని ఊహించుకొనండి. ఇంతలో నీవు, 'పదునైన వంపు'ను సూచిస్తూ, వాహన వేగం పరిమితి 35 కి.మీ. అని తెలియజెప్పు ఒక మార్గసంకేతాన్ని చూస్తావు. అప్పుడేంచేస్తావు? నీకు గంటల ప్రకారం జీతబత్తెములు చెల్లింపబడినా, లేదా మరొక విధంగా చెల్లింపబడినా, సహజంగానే నీవు వాహనము యొక్క వేగాన్ని తగ్గించేస్తావు.

ఆ సంకేతమునకు సంబంధించిన సత్యము విషయంలో నీవు వాస్తవానికి మూడు పనులు చేయవచ్చు –

- నీవు దానికి *లోబడుచు,* నీ వాహన వేగాన్ని తగ్గించవచ్చు;
- నీవు దానిని *నిర్లక్ష్యంచేస్తూ,* వేగాన్ని తగ్గించకుండా, అదే వేగంతో వెళ్లవచ్చు;
- నీవు ఆ సంకేతాన్ని *ధిక్కరించి* నీ వేగాన్ని మరి ఎక్కువ పెంచవచ్చు.

నీవు చూచిన ఆ మార్గసంకేతం తెలియజెప్పు సందేశానికి ప్రతిస్పందిస్తూ ఏమిచేయాలని తీర్మానించుకొన్నా, అది సత్యముగానే నిలిచియుంటుంది – గనుక నీవు దానికి ప్రతిస్పందించు విధానమునుబట్టి నీవు విపత్తు పాలవుతావు లేదా క్షేమంగా ఇంటికి చేరుకొంటావు.

సత్యం, ప్రాముఖ్యమైన విషయమై యున్నది.

సంఘం, ఈ సత్యముల గూర్చిన పట్టును అర్థంచేసుకోవాలని, ఈ విషయాల గూర్చిన ఖచ్చితమైన అవగాహనతో ఎదుగాలని నేనాశిస్తున్నానంటున్నాడు, పౌలు.

మీకొక విషయం తెలుసా! పిల్లలను సురక్షితంగా కాపాడుటలో గల సమస్యలలో ఒకటేమనగా, వారికి ఎన్నో సత్యాలు అర్థం కావు.

వాస్తవానికి, పిల్లలకు గురుత్వాకర్షణ శక్తి అంటే ఏంటో అర్థం కాదు, గనుక వారు రకరకాల ఇబ్బందులకు గురవుతున్నారు.

గురుత్వాకర్షణ సూత్రం, ఖచ్చితమైనది, అది క్షమించదు.

నేను అందరి కంటె చిన్నదైన మా కుమార్తె "చారిటీ," అప్పటికి ఇంకా పిల్లగోచీలనే ధరించుచుండిన వయస్సులో, ఆమెకు కాపలా కాయాల్సివుండిన విషయం నాకు జ్ఞాపకమున్నది.

నేను మా ఇంటిలోని అతిథి సత్కారముకొరకైన విశాలమైన గదిలో కూర్చోని చదువుతున్నాను. ఆ చిన్నారి ఏంచేయగలదు ..... అగ్గిపుల్ల ఎలా వెలిగించాలో యింకా తెలియదు ..... గనుక తొందరేమీ లేదు, బేబి బాగానే ఉంటుంది. నేను తెలుసుకొనక మునుపే, పాప, ప్రాకులాడుతూ మిద్దె మీదికి వెళ్లుచుండిన మెట్లపైగా సగం దూరం వరకు వెళ్లిపోయింది. తటాలున లేచాను. గాబరాపడిపోయాను. చేయకూడని పొరపాటే చేశాను – “చారిటీ!” అని పిలిచాను. బిడ్డ నా వంక చూసింది. సహజంగానే, ఆమె తన సమతులితమును కోల్పోయింది. గబగబా ఆమె వైపు పైకెళ్తున్న సమయంలో, నా వైపుగా క్రిందకు దొర్లిపడింది.

మూడవ సారి దొర్లిపడినప్పుడు, నేను ఆమెను అందుకొన్నాను.

తీతూ, సత్యమును గూర్చిన నిత్యజీవమును గూర్చిన; పాపమును గూర్చిన; సంబంధాల గూర్చిన; సద్గుణాలు మరియు దుర్గుణాల గూర్చిన ...... జీవితమంటే నీవు నీ ఉద్యోగాన్ని చాలించుకొనేలోపు సంపాదించుకొనగలిగినదంతా సంపాదించుకో అనేది కాదనే సత్యమంతటి ఖచ్చితత్వమును నీవు ఈ సంఘాలు మరియు సంబంధిత సమాజాలకు నేర్పించాల్సిన అవసరమున్నదయ్యా!

అలా కాదు. జీవతమనే ఆటకు సంబంధించిన పాత పాఠాంతరమును పట్టుకో. “జీవితమనేది, మనకందరికీ తెలిసినట్టుగా, “పుట్టుకతో ఆరంభమై మరణముతో ముగిసే సముద్రప్రయాణం. నావ చుక్కాని నౌకాధిపతియైన దేవుని చేతిలో ఉన్నది . . . నీ ప్రతిఫలం సమాధికి ఆవల ఉన్నదని” వారికి నేర్పించు.